క్లుప్తంగా

కరాటేలో మెడల్స్



మెడల్స్‌తో విద్యార్థులు

రామడుగు: మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవ, రైజింగ్ సన్ యూత్ క్లబ్, ఈఏఎఫ్ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 30 మందికి కరాటేలో ఉచిత శిక్షణ ఇచ్చారు. వీరిలో 12 మంది విద్యార్థులు కరీంనగర్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన తెలంగాణ కరాటే, కుంగ్‌ఫూ లీగ్ పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించారని నిర్వాహకులు జట్టిపల్లి అనిల్‌కుమార్ తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను మండల యువజన సంఘాల అధ్యక్షుడు అశోక్, కరాటే కోచ్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌గౌడ్ అభినందించారు.

బియ్యం అందజేత


బియ్యం అందజేస్తున్న నాయకులు

గన్నేరువరం: మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి ఓదయ్య ఇటీవల వడదెబ్బతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం యాభై 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

రక్తదానం

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట రైజింగ్ యూత్ క్లబ్ సభ్యులు నవీన్‌కుమార్, వెంకటేశ్, శేఖర్, ఎండీ చోటె కొత్తపల్లి మున్సిపాల్టీకి చెందిన మహిళకు ఆపరేషన్ నిమిత్తం ఆదివారం రక్తదానం చేశారు. క్లబ్ సభ్యులు ఇప్పటివరకు దాదాపు రెండు వందల మందికి పైగా రక్తదానం చేశారని క్లబ్ అధ్యక్షుడు, జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ తెలిపారు.

నాటిక పోటీలు

హుజూరాబాద్‌రూరల్: వరంగల్ జిల్లా కేంద్రంలోని పోతన విజ్ఞాన పీఠం ఆవరణలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ–వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదికల ఆధ్వర్యంలో 15వ ఉమ్మడి రాష్ట్రస్థాయి నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళా సమితి అధ్యక్షుడు కుడికాల ప్రభాకర్ తెలిపారు. పోటీల్లో హుజూరాబాద్‌కు చెందిన కాకతీయ కళా సమితి నాటక ప్రదర్శనకు అవకాశం లభించినట్లు తెలిపారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


శంకరపట్నం: కేశవపట్నంలో పోచమ్మ బోనాలు


గన్నేరువరంలో...


మానకొండూర్: అన్నారంలో ...

గన్నేరువరం: మండల కేంద్రంలో మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య వీధుల గుండా ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుల పెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని గ్రామస్తులు పోచమ్మతల్లి బోనాలు సమర్పించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామంలో గౌడకులస్తులు ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మతల్లి జాతరలో భాగంగా నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మ ఆలయం చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి పల్లకి సేవ

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి పల్లకి సేవను భక్తులు వైభవంగా నిర్వహించారు. హుజూరాబాద్‌కు చెందిన తిరునగరి తిరుమలేశ్–సునిత దంపతులు బంధుమిత్రులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు శేషం నవీనాచార్యులు, నర్సింహాచార్యులు, భక్తులు పవన్, పరాంకుశం శ్రీనివాసస్వామి, ప్రదీప్, పరాంకుశం ఛత్రపతి, చైతన్య, రేపల్లె జగదీశ్ పాల్గొన్నారు.


చిగురుమామిడి మండలం సుందరగిరిలో శ్రీవేంకటేశ్వరస్వామి పల్లకి సేవలో భక్తులు

గునుకులకొండాపూర్‌లో వైద్య శిబిరం


పరీక్షలు చేస్తున్న వైద్యులు

గన్నేరువరం: మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గునుకులకొండాపూర్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి అధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ఈశ్వర్ అధ్వర్యంలో ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించగా భారీ స్పందన లభించింది. ప్రజలు తరలివచ్చి వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి సునీల్, కరుణాకర్‌రెడ్డి, సంతోష్, మల్లేశం, సంపత్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పరిపూర్ణచారి, కనకయ్య, మల్లేశం, రాజేందర్‌రెడ్డి, ప్రదీప్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, రవి, హరీశ్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామడుగులో బీజేపీ నాయకుల సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న నాయకులు

రామడుగు: మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను కేంద్ర మంత్రి పదవి వరించడంతో పార్టీ మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేస్తూ టపాసులు పేల్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్, బీజేపీ నాయకులు పొన్నం శ్రీనివాస్‌గౌడ్, పోచంపల్లి నరేశ్, పూరెల్ల శ్రీకాంత్‌గౌడ్, జిట్టవేని అంజిబాబు, మాడిశెట్టి జయంత్, కట్ట రవీందర్ పాల్గొన్నారు.

‘అసత్య ఆరోపణలు చేయొద్దు’

హుజూరాబాద్‌రూరల్: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించమని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. బూడిద తరలింపు ద్వారా మంత్రి పొన్నం రోజుకు రూ. 50 లక్షలు సంపాదిస్తున్నారంటూ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదరణను ఓర్వలేకనే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ అన్నారు. పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యా ఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు.

సైదాపూర్: ఎమ్మెల్యే పదవికి కౌశిక్‌రెడ్డి వీధి రౌడీ ప్రవర్తన మానుకోవాలని డీసీసీ అధికార ప్రతినిధి మ్యాకల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునిగంటి సంతోష్ హెచ్చరించారు. మండల కేంద్రంలో మాట్లాడారు.

జమ్మికుంట: మంత్రి పొన్నంపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆరోపణలు మానుకోవాలని పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని తన నివాసంలో మాట్లాడారు. ఎన్నికల హామీలు నెరవేర్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే చిల్లర, బూడిద రాజకీయాలు చేసి లబ్ధిపొందాలని ఎమ్మెల్యే చూస్తున్నారని ఆరోపించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సదయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.

చిగురుమామిడి: విషయం తెలుసుకోకుండా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆరోపణలు చేయడం బాధాకరమని డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రేకొండ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సమావేశంలో మాట్లాడారు. ఎదైనా విషయంపై మాట్లాడాల్సి వస్తే సబ్జెక్టు తెలుసుకొని మాట్లాడితే పదవికి విలువ ఉంటుందన్నారు.

చలివేంద్రం నిర్వాహకులకు అభినందనలు

మానకొండూర్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మండలంలోని ముంజంపల్లి బాల్యమిత్రుల ఆధ్వర్యంలో మానకొండూర్ పల్లెమీద ఏర్పాటు చేసిన చలివేంద్రం నిర్వాహకులను పలువురు అభినందించారు. 40 రోజుల పాటు చల్లని నీటితోపాటు మజ్జిగ పంపిణీ చేయగా ఆదివారం నిమ్మరసం అందజేసి ముగింపు పలికారు.

సమాజంలో వైద్య వృత్తి గొప్పది

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి


ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి


హుజూరాబాద్‌రూరల్: సమాజంలో వైద్య వృత్తి గొప్పదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రకృతి ఆసుపత్రిని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలన్నారు. వైద్యులు వంశీకృష్ణ, నందితారెడ్డి, కౌన్సిలర్లు తిర్మల్‌రెడ్డి, రమాదేవి, సుశీల, రాజు, సదానందం తదితరులున్నారు.

వ్యక్తిగత విమర్శలు సరికాదు


మాట్లాడుతున్న రాజ్‌కుమార్

చిగురుమామిడి: బీసీ సంక్షేమ సంఘం నాయకులను వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదని, బీసీ సంక్షేమ సంఘం రాజకీయపార్టీలకు తొత్తుగా, వ్యతిరేకంగా పనిచేయదనే విషయాన్ని నాయకులు గ్రహించాలని సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం చిగురుమామిడిలో సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. మొన్న నిర్వహించిన ప్రెస్‌మీట్లో బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని, కేవలం బీసీ కులగణన చేపట్టాలని మాత్రమే కోరామన్నారు. అయోధ్య రామమందిరం కంటే దేశంలో అత్యధిక జనాభా ఉన్న దళిత బహుజనుల అభివృద్ధిపై శ్రద్ధ పెడితే బాగుండేదని రాష్ట్ర నాయకుడు గీకురు రవీందర్ అన్నారని వివరించారు. రెండుసార్లు సర్పంచ్, ఒకసారి జెడ్పీటీసీగా గెలిచిన రవీందర్‌ను విమర్శించే వారు ఏ మూలకు సరిపోరని, బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం బీసీ సంక్షేమ సంఘం నిరంతరం శ్రమిస్తుందన్నారు. నిజాయతీగా బీసీ సాధికారత కోసం పాటుపడే నాయకులను వ్యక్తిగతంగా విమర్శిస్తే రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రాష్ట్ర యువత కార్యదర్శి రమేశ్, జిల్లా నాయకుడు తిరుపతి పలువురు పాల్గొన్నారు.

ఎస్సీకాలనీలో అంధకారం..


వెలగని విద్యుత్ లైట్లు

తిమ్మాపూర్: మండలంలోని రేణికుంట ఎస్సీ కాలనీలో నెల రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో చీకటి పడితే అంధకారం అలుముకుంటోంది. కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. వచ్చేది వానాకాలం కావడంతో పాములు, విషపురుగులు ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గ్రామపంచాయతీ కార్యదర్శి, విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఉన్నప్పుడు వీధిలైట్లు సక్రమంగా వెలిగేవని ఇప్పుడు నెల రోజులైనా పట్టించుకొనే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో వీధిలైట్లు వేయించి, డ్రైయినేజీలు శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

‘ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని విమర్శిస్తే సహించం’

జమ్మికుంట: మంత్రి పొన్నం ప్రభాకార్ మన్నన పొందేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని విమర్శిస్తే సహించమని బీఆర్ఎస్ నాయకుడు దిలీప్, కౌన్సిలర్ గాజుల భాస్కర్, సరిగొమ్ముల వెంకటేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కరించకుండా మాటలకు దిగుతున్నారని, మేము విమర్శలు మొదలు పెడితే తట్టుకోలేరని, హామీలపై దృష్టి సారించి అమలు చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రజల కోసం పని చేస్తుందన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమన్నారు. మున్సిపల్ వార్డు అధ్యక్షులు, నాయకులున్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



టీషర్ట్స్ అందజేస్తున్న పూరెల్ల రాజగోపాల్‌గౌడ్


క్రికెట్ టోర్నీ ప్రారంభంలో క్రీడాకారులు

రామడుగు: రామడుగులో మండల స్థాయి ప్రీమియర్ లీగ్ సీజన్–2 క్రికెట్ టోర్నీని మా ర్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు ఆనందం రెడ్డి, వైస్ చైర్మన్ ప్రవీణ్, ఆరెపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి చందు, అరవింద్‌రెడ్డి, తిరుపతి, అజయ్, హైమద్, గుండి వినయ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత

ప్రీమియర్ లీగ్–2 మ్యాచ్ ఆడుతున్న ఎలైట్ ఈగల్స్ టీమ్‌కు అనుపురం పర్శరామ్‌గౌడ్ ఆదివారం టీషర్ట్స్ సమకూర్చగా వైస్ ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్‌గౌడ్ క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, దిలీప్‌కుమార్, శివ, రమేశ్ పలువురు పాల్గొన్నారు.

‘నీట్’ ఫలితాలపై విచారణ చేపట్టాలి


మాట్లాడుతున్న తిరుపతి

కరీంనగర్: నీట్ పరీక్ష నిర్వహణపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నరేశ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్‌టీఏ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఫలితాల్లో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నంబర్లతో కూడిన విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి.లక్‌పతినాయక్, భాస్కర్, రఘుపతి, నాయకులు అజయ్, రవీందర్, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సభ

గన్నేరువరం: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఎంపీపీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరుకానున్నారని, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.


శంకరపట్నం: కన్నాపూర్‌లో జెడ్పీహెచ్ఎస్ 2005-06 విద్యార్థులు


జమ్మికుంట:ఆత్మీయ సమ్మేళనంలో 2004-05 విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1998–99 శంకరపట్నం మండలం తాడికల్ జెడ్పీహెచ్ఎస్ 1989–90, కన్నాపూర్ జెడ్పీహెచ్ఎస్ 2005–06 రామడుగు మండలం గోపాల్‌రావుపేట జెడ్పీహెచ్ఎస్ 2014–15, హుజూరాబాద్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాల 1996–97, ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1974, జమ్మికుంట పట్టణంలయోలా పబ్లిక్ స్కూల్ 2004–05, తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ జిల్లా పరిషత్ పాఠశాలలో 2000–01 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చాలా ఏళ్ల తర్వాత అందరూ ఒకచోట కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పి ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు.


విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో హుజూరాబాద్ పట్టణంలోని శిశుమందిర్ విద్యార్థులు


గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2014-15 విద్యార్థులు


తిమ్మాపూర్: ఎల్ఎండీ జెడ్పీహెచ్ఎస్ 2000-01 విద్యార్థులు


శంకరపట్నం: తాడికల్ జెడ్పీహెచ్ఎస్ 1989-90విద్యార్థులు


హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1974 విద్యార్థులు